◆ ADVT ◆
ఇక్కడ ప్రకటన
98700 06472 · need24.digital

NEED24 NEWS
నీడ్ 24 న్యూస్
ప్రతి వార్త, ప్రతి నగరం

◆ ADVT ◆
ఇక్కడ ప్రకటన
98700 06472 · need24.digital

DIGITAL E-PAPER

PRGI APPLICATION UNDER PROCESS
Application No. T/GJ/2026/0619/2304/1577
GST GSTIN 24CINPG0564Q1ZT
UDYAM REGISTERED UDYAM-GJ-14-0003714
◆ DIGITAL NEWS NETWORK ◆
భారత విశ్వసనీయ బహుభాషా డిజిటల్ న్యూస్ నెట్‌వర్క్
11+ Languages | 24×7 Live | e-Paper Daily
మా App డౌన్‌లోడ్ చేయండి
Download on the App Store
GET IT ON Google Play
www.need24.digital
info@need24.in
+91 98700 06472
FOLLOW US:
తేజ్ | సటీక్ | నిష్పక్ష | జనహిత్ మే | సచ్ కీ ఆవాజ్ | జన-జన్ కీ ఆవాజ్ | నిడర్ పత్రకారితా
ANDHRA PRADESH | నీడ్ 24 న్యూస్ · ప్రతి వార్త, ప్రతి నగరం | 20 November 2026

POLITICS

కృష్ణాజిల్లా గుడివాడ పురపాలక సంఘం ఎన్నికలు నామినేషన్ల వివరాలు



గుడివాడ పురపాలక సంఘం ఎన్నికలకు సంబంధించి నామినేషన్ల ఉపసమహరణ ప్రక్రియ అనంతరం పోటీలో ఉన్న అభ్యర్థుల తుది వివరాలు పార్టీ వారీగా ప్రకటించడం అయినది.... పార్టీల వారీగా పోటీలో ఉన్న చైర్ పర్సన్ అభ్యర్థుల వివరాలు: పార్టీల వారీగా పోటీలో ఉన్న చైర్పర్సన్ అభ్యర్థుల వివరాలు : డిఎస్పి ఒకటి స్వాతంత్ర అభ్యర్థి 1 తెలుగుదేశం పార్టీ ఒకటి వైఎస్ఆర్సిపి ఒకటి పార్టీ వారీగా పోటీ ఉన్నవార్డు కౌన్సిలర్లు వివరాలు డిఎస్పి 4 బిజెపి 2 స్వతంత్ర అభ్యర్థుల 15 కాంగ్రెస్ 1 జనసేన 10 తెలుగుదేశం పార్టీ 36 వైఎస్ఆర్సిపి పార్టీ 48 మొత్తం నలుగురు చైర్పర్సన్ 119 మంది వార్డ్ కౌన్సిలర్ అభ్యర్థులు పురపాలక ఎన్నికల్లో పోటీ చేయనున్నారు ఉపసంహరణ అనంతరం తుది అభ్యర్థుల వివరాలు వెల్లడించడమైనది అసిస్టెంట్ ఎలక్షన్ అథారిటీ అండ్ కమిషనర్ గుడివాడ పురపాలక సంఘం

— Gudivada Sukumar

జీకే వీధి మండల పగ్గాలు వైఎస్సార్సీపీకి ఎంపీపీగా పూజారి లీలా ప్రసాద్, వైస్ ఎంపీపీగా బాకూరు రాజేశ్వరి ఎన్నిక



అల్లూరి సీతారామరాజు జిల్లా జీకే వీధి మండల పరిషత్ ఎన్నికల్లో వైఎస్సార్సీపీ అభ్యర్థులు ఎంపీపీ, వైస్ ఎంపీపీ పదవులను దక్కించుకున్నారు. గూడెంకొత్తవీధి ఎంపీటీసీ పూజారి లీలా ప్రసాద్ ఎంపీపీగా, ధారకొండకు చెందిన బాకూరు రాజేశ్వరి వైస్ ఎంపీపీగా ఎన్నికయ్యారు.ఎంపీపీగా ఎన్నికైన పూజారి లీలా ప్రసాద్ మాట్లాడుతూ తనపై విశ్వాసం ఉంచి బాధ్యతలు అప్పగించిన ఎంపీటీసీ సభ్యులకు, పార్టీ నాయకులు, కార్యకర్తలకు, మండల ప్రజలకు కృతజ్ఞతలు తెలిపారు. మండలంలోని అన్ని గ్రామాల అభివృద్ధికి ప్రాధాన్యతనిస్తూ ప్రజల సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానని పేర్కొన్నారు.ఎన్నికల అనంతరం నూతన ఎంపీపీ, వైస్ ఎంపీపీలకు వైఎస్సార్సీపీ శ్రేణులు ఘన స్వాగతం పలికాయి. పూలమాలలు, శాలువాలతో సత్కరించి పూల వర్షం కురిపిస్తూ అభినందనలు తెలిపారు.

— Reporter Lammasingi Raju

బీజేపీ అభ్యర్థులను గెలిపిస్తేనే గ్రామాల అభివృద్ధికి మరింత ఊతం కూటమి బలపరిచిన అభ్యర్థులకు భారీ మెజారిటీ అందించండి: కాకూరు శేఖర్



అల్లూరి సీతారామరాజు జిల్లా గూడెంకొత్తవీధి మండలంలో జరగనున్న పంచాయతీ ఎన్నికల్లో కూటమి బలపరిచిన బీజేపీ అభ్యర్థులను భారీ మెజారిటీతో గెలిపించాలని బీజేపీ మండల అధ్యక్షుడు కాకూరు శేఖర్ ప్రజలకు విజ్ఞప్తి చేశారు.

మండలంలోని 16 పంచాయతీలకు గాను మూడు పంచాయతీల్లో బీజేపీ అభ్యర్థులు పోటీ చేస్తున్నారని తెలిపారు. గూడెంకొత్తవీధిలో గెమ్మెల త్రినాథ్, వంచలలో చల్లంగి అచ్యుత్ రావు, ధమనపల్లిలో దుక్కెరి మహేశ్వరి ఎన్నికల బరిలో ఉన్నారని వెల్లడించారు. వీరి విజయానికి కూటమి నాయకులు, కార్యకర్తలు సమష్టిగా కృషి చేయాలని కోరారు.కేంద్ర ప్రభుత్వ పథకాల ద్వారా మారుమూల గిరిజన గ్రామాల్లో ఇళ్లు, రహదారులు, వీధిలైట్లు, పారిశుధ్యం, సీసీ రోడ్లు, డ్రైనేజీ వంటి మౌలిక సదుపాయాలు కల్పిస్తున్నట్లు పేర్కొన్నారు. పీఎం జన్‌మన్ పథకంతో గిరిజన ప్రాంతాలకు ప్రత్యేక ప్రయోజనాలు అందుతున్నాయని తెలిపారు. విద్యార్థులకు మధ్యాహ్న భోజనం, దుస్తులు, బాలింతలకు పౌష్టికాహారం వంటి సంక్షేమ కార్యక్రమాలు అమలవుతున్నాయని వివరించారు.

కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల సమన్వయంతో గ్రామాలు మరింత అభివృద్ధి చెందాలంటే కూటమి అభ్యర్థులకు ప్రజలు మద్దతు తెలిపి భారీ మెజారిటీతో గెలిపించాలని కాకూరు శేఖర్ విజ్ఞప్తి చేశారు.

— Reporter Lammasingi Raju

పార్టీ తీరుపై అసంతృప్తి.. ఎంపీటీసీ పదవికి లక్ష్మణరావు గుడ్‌బై! రూ.15 లక్షల వ్యవహారంపై వివాదం.. న్యాయం చేయాలని పార్టీ అధిష్టానానికి విజ్ఞప్తి



జీకే వీధి మండల రాజకీయాల్లో ఎంపీటీసీ సభ్యుడు బొబ్బిలి లక్ష్మణరావు చేసిన ప్రకటన తీవ్ర చర్చనీయాంశంగా మారింది. పార్టీ నాయకత్వం వ్యవహారశైలిపై అసంతృప్తి వ్యక్తం చేస్తూ తాను గెలిచిన ఎంపీటీసీ పదవికి రాజీనామా చేయాలని నిర్ణయించుకున్నట్లు వెల్లడించారు.2011 నుంచి పార్టీ కోసం కష్టపడి పనిచేసినప్పటికీ తగిన గుర్తింపు, ప్రాధాన్యత దక్కలేదని ఆవేదన వ్యక్తం చేశారు. బీ-ఫామ్ కేటాయింపు సమయంలో తన వద్ద రూ.15 లక్షలు తీసుకున్నారని ఆరోపించారు. ఆ డబ్బుల కోసం భార్య పేరుతో రుణం తీసుకోవడంతో పాటు కుటుంబ బంగారాన్ని తాకట్టు పెట్టి అప్పులు చేయాల్సి వచ్చిందని తెలిపారు. తనకు రావాల్సిన మొత్తాన్ని తిరిగి చెల్లించి న్యాయం చేయాలని పార్టీ పెద్దలను కోరారు. సమస్య పరిష్కారం కాకపోతే ఆమరణ నిరాహార దీక్షకు దిగుతానని హెచ్చరించారు. ఈ విషయాన్ని వైఎస్సార్‌సీపీ అధినేత వైఎస్ జగన్‌మోహన్ రెడ్డి దృష్టికి తీసుకెళ్తానని స్పష్టం చేశారు. అయితే, బొబ్బిలి లక్ష్మణరావు చేసిన ఆరోపణలపై సంబంధిత నాయకుల వివరణ రావాల్సి ఉంది.

— Reporter Lammasingi Raju

కూటమి గెలుపునకు రెబల్స్ రూపంలో రాజకీయ గండం! పార్టీ అభ్యర్థుల మధ్య పోటీతో కార్యకర్తల్లో గందరగోళం.. అధిష్టానం వెంటనే స్పందించాలి: రీమల రాజేశ్వరి



అల్లూరి సీతారామరాజు జిల్లాలో కూటమి పార్టీలకు రెబల్ అభ్యర్థుల పోటీ పెద్ద సవాలుగా మారిందని బీజేపీ జిల్లా ఉపాధ్యక్షురాలు రీమల రాజేశ్వరి అన్నారు. నాయకుల మధ్య సమన్వయం లేకపోవడం వల్ల పార్టీ బలహీనపడటమే కాకుండా ఎన్నికల్లో విజయావకాశాలు తగ్గుతున్నాయని ఆందోళన వ్యక్తం చేశారు.గత ఎంపీటీసీ ఎన్నికల్లో సీనియర్ కార్యకర్తలకు ప్రాధాన్యత ఇవ్వకుండా బీ-ఫామ్‌లు కేటాయించడం వల్ల పలుచోట్ల రెబల్ అభ్యర్థులు పోటీలో నిలిచి కూటమి ఓటమికి కారణమయ్యారని పేర్కొన్నారు. ప్రస్తుతం జీకే వీధి మండల పంచాయతీ ఎన్నికల్లోనూ ఇదే పరిస్థితి కనిపిస్తోందని తెలిపారు.ఒకే పంచాయతీలో పలువురు కూటమి మద్దతుదారులు పోటీలో ఉండటంతో ఎవరికి మద్దతు ఇవ్వాలో తెలియక క్షేత్రస్థాయి కార్యకర్తలు అయోమయానికి గురవుతున్నారని అన్నారు.కూటమి అధిష్టానం తక్షణమే జోక్యం చేసుకుని రెబల్ అభ్యర్థుల సమస్యకు పరిష్కారం చూపాలి. పార్టీ నిర్ణయాలకు వ్యతిరేకంగా పోటీ చేస్తున్న వారిపై క్రమశిక్షణ చర్యలు తీసుకుని, గెలుపు అవకాశాలున్న అధికారిక అభ్యర్థులకు మద్దతు కల్పించాలని రీమల రాజేశ్వరి కోరారు.

— Reporter Lammasingi Raju

LOCAL

జిల్లా కలెక్టర్ గరిమ అగ్రవాల్: ఖరీఫ్ పంట దిగుబడులు, పత్తి కొనుగోళ్లు పై సమీక్ష సమావేశం



జిల్లా కలెక్టర్ గరిమ అగ్రవాల్ గురువారం జిల్లా సమీకృత కార్యాలయాల సముదాయంలో వివిధ శాఖల అధికారులతో కలిసి ఖరీఫ్ పంట దిగుబడులు, పత్తి కొనుగోళ్లపై సమీక్ష సమావేశం నిర్వహించారు. సమావేశంలో జిల్లా కలెక్టర్ గరిమ అగ్రవాల్, రైతులు ప్రభుత్వ నిబంధనల ప్రకారం ధాన్యాన్ని శుభ్రపరచి, 17 శాతం తేమ ఉండేలా చూసుకోవాలని సూచించారు.

వరి ధాన్య సేకరణ కోసం జిల్లాలో ఇప్పటివరకు ఐకేపీ ఆధ్వర్యంలో 115, పీఏసీఎస్ ఆధ్వర్యంలో 108, మెప్మా ఆధ్వర్యంలో 6 కొనుగోలు కేంద్రాలు ప్రారంభించామని, అలాగే 26 రైస్ మిల్లులు, ప్రభుత్వ ప్రత్యామ్నాయ గోదాములు సిద్ధంగా పెట్టామని పౌర సరఫరాల శాఖ అధికారులు జిల్లా కలెక్టర్ దృష్టికి తీసుకువెళ్ళారు.

జిల్లా కలెక్టర్ గరిమ అగ్రవాల్ రైతులకు ప్రభుత్వ కొనుగోలు కేంద్రాల్లో విక్రయించి మద్దతు ధర పొందాలని పిలుపు నిచ్చారు. అన్ని కొనుగోలు కేంద్రాల్లో రైతులకు ఇబ్బందులు లేకుండా ఏర్పాట్లు చేయాలని ఆదేశించారు. ధాన్యం రవాణా కోసం వాహనాలు సిద్ధంగా పెట్టాలని రవాణా శాఖ అధికారులకు సూచించారు.

సమావేశంలో డీఆర్డీఓ లక్ష్మీనారాయణ, జిల్లా వ్యవసాయ శాఖ అధికారి అఫ్జల్ బేగం, పౌర సరఫరాల శాఖ అధికారి తనూజా, మేనేజర్ గోపాల్, జిల్లా రవాణా శాఖ అధికారి శ్రీనివాస్, సహకార శాఖ అధికారి రామకృష్ణ, మెప్మా ఏపీ మీర్జా ఫసహత్ అలీ బేగ్ తదితరులు

జిల్లా వ్యవసాయ శాఖ అధికారి అష్టల్ బేగం, పౌర సరఫరాల శాఖ అధికారి తనూజా, మేనేజర్ గోపాల్, జిల్లా రవాణా శాఖ అధికారి శ్రీనివాస్, సహకార శాఖ అధికారి రామకృష్ణ, మెప్మా ఏవో మీర్జా ఫసహత్ అలీ బేగ్ తదితరులు పాల్గొన్నారు.

— Pothula Gandhi Babu

పాలకుర్తి: గుడుంబా స్థావరంపై పోలీసుల దాడి..



పాలకుర్తి మండలం ముత్తారం దంతెలగడ్డ తండా వద్ద భూక్యా సోమ్లా తన పొలంలో గుడుంబా కాస్తుండగా, పాలకుర్తి SI సృజన్ కుమార్ ఆధ్వర్యంలో పోలీసులు దాడి చేశారు. ఈ సందర్భంగా బెల్లం పాకం గల కుండలను ధ్వంసం చేసి, 5 లీటర్ల గుడుంబాను స్వాధీనం చేసుకొని కేసు నమోదు చేశారు. ఈ సందర్భంగా SI మాట్లాడుతూ, చట్ట వ్యతిరేక కార్యకలాపాలకు పాల్పడితే కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు..

— Bommeraboina Hareesh, Warangal

దాబా (బి)లో ఘనంగా ఆసరా పింఛన్ పత్రాల పంపిణీ



ఇచ్చోడ: మండలంలోని దాబా (బి) గ్రామంలో గురువారం ఆసరా పింఛన్ పత్రాల పంపిణీ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా గ్రామ సర్పంచ్ నర్వటే ఈశ్వర్ ఆసరా పింఛన్ మంజూరైన లబ్ధిదారులకు పత్రాలను అందజేశారు.

ఈ సందర్భంగా సర్పంచ్ మాట్లాడుతూ ఆసరా పింఛన్లు పేదలకు, వృద్ధులకు, వితంతువులకు, దివ్యాంగులకు ఆర్థిక భరోసాగా నిలుస్తున్నాయని తెలిపారు. అర్హులైన ప్రతి ఒక్కరికీ ప్రభుత్వ సంక్షేమ పథకాలు అందేలా కృషి చేస్తానని పేర్కొన్నారు. గ్రామ అభివృద్ధితో పాటు ప్రజా సంక్షేమానికి ప్రాధాన్యత ఇస్తూ ప్రజలకు అందుబాటులో ఉంటానని తెలిపారు.

పింఛన్ మంజూరు పత్రాలు అందుకున్న లబ్ధిదారులు సంతోషం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి, ఉపసర్పంచ్, గ్రామస్తులు, మాజీ సర్పంచ్, ఆసరా పింఛన్ లబ్ధిదారులు తదితరులు పాల్గొన్నారు.

— M.SHIVA KUMAR

లీలా ప్రసాద్ ఎన్నిక.. వైస్ ఎంపీపీగా బాకూరు రాజేశ్వరి మండల అభివృద్ధి, గిరిజన సంక్షేమమే లక్ష్యంగా పనిచేస్తాం



అల్లూరి సీతారామరాజు జిల్లా గూడెం కొత్తవీధి మండల ప్రజా పరిషత్ అధ్యక్షుడిగా వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీకి చెందిన పూజారి లీలా ప్రసాద్, ఉపాధ్యక్షురాలిగా బాకూరు రాజేశ్వరి ఎన్నికయ్యారు. మండల పరిధిలో జరిగిన స్థానిక సంస్థల ఎన్నికల్లో ఎంపీటీసీ సభ్యులుగా విజయం సాధించిన వీరిద్దరికి మండల పరిషత్ పాలకవర్గంలో కీలక బాధ్యతలు దక్కాయి.ఈ సందర్భంగా నూతన ఎంపీపీ పూజారి లీలా ప్రసాద్, వైస్ ఎంపీపీ బాకూరు రాజేశ్వరి మాట్లాడుతూ తమపై విశ్వాసంతో బాధ్యతలు అప్పగించిన పార్టీ అధిష్టానానికి, మద్దతు తెలిపిన ఎంపీటీసీ సభ్యులకు, మండల ప్రజలకు కృతజ్ఞతలు తెలిపారు. గూడెం కొత్తవీధి మండల సమగ్రాభివృద్ధికి, గిరిజన ప్రజల సంక్షేమానికి అంకితభావంతో పనిచేస్తామని, ప్రజలకు ఎల్లప్పుడూ అందుబాటులో ఉంటామని స్పష్టం చేశారు.నూతన పాలకవర్గానికి వైఎస్సార్‌సీపీ నాయకులు, కార్యకర్తలు, స్థానిక ప్రజాప్రతినిధులు శుభాకాంక్షలు తెలియజేశారు.

— Reporter Lammasingi Raju

రహదారి, లైటింగ్ పనులు వేగవంతం చేయాలి: MLA అనిల్ జాదవ్



ఇచ్చోడ మెయిన్ రోడ్ పెండింగ్ పనులతో పాటు డ్రైనేజీ, సెంట్రల్ లైటింగ్, లింక్ రోడ్ల పనులను వేగంగా పూర్తి చేయాలని MLA అనిల్ జాదవ్ R&B అధికారులను ఆదేశించారు. రోడ్డు పనులను పరిశీలించిన ఆయన, రూ.13 కోట్లతో చేపట్టిన పనుల్లో 50 శాతం పూర్తయ్యాయని తెలిపారు. సీసీ రోడ్లతో పట్టణాన్ని సమగ్రంగా అభివృద్ధి చేస్తామని పేర్కొన్నారు.

— M.SHIVA KUMAR

ADB: బాల్య వివాహాలు లేని జిల్లాగా తీర్చిదిద్దాలి: కలెక్టర్



ఆదిలాబాద్ జిల్లాను బాల్య వివాహాలు లేని ప్రాంతంగా తీర్చిదిద్దేందుకు అన్ని శాఖల అధికారులు సమన్వయంతో పనిచేయాలని కలెక్టర్ రాజర్షి షా ఆదేశించారు. కేంద్ర ప్రభుత్వం చేపట్టిన 'బాల్ వివాహ్ ముక్త్ భారత్' 100 రోజుల ప్రత్యేక ప్రచార కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని సూచించారు. బాల్య వివాహాల వల్ల కలిగే నష్టాలు, చట్టపరమైన పరిణామాలపై ప్రజలకు విస్తృతంగా అవగాహన కల్పించాలని అధికారులను ఆదేశించారు.

— M.SHIVA KUMAR

మృతి.. రైతుకు రూ.40 వేల నష్టం!



సిరికొండ మండలం పాలవాగు గ్రామంలో పాము కాటుతో ఓ రైతుకు చెందిన ఆవు మృతి చెందింది. అటవీ సమీపంలో మేతకు వెళ్లిన ఆవు కనిపించకపోవడంతో పశువుల కాపరి గాలించగా మృతి చెంది కనిపించింది. శరీరంపై పాము కాటు గుర్తులు ఉండటంతో పాము కాటుతోనే చనిపోయినట్లు గుర్తించారు. ఆవు మృతితో రూ.40 వేల నష్టం వాటిల్లిందని, ప్రభుత్వం ఆర్థిక సాయం అందించి ఆదుకోవాలని బాధిత రైతు వేడుకున్నారు.

— M.SHIVA KUMAR

సిరికొండ: రోడ్డు లేక ప్రజల ఇబ్బందులు



సిరికొండ మండలం తుమ్మలపాడ్ నుంచి లక్ష్మీపూర్ (బీ) వరకు రోడ్డు సౌకర్యం లేకపోవడంతో ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. సాత్ మెరి, సుర్య పేట్, బోరింగూడ, పలు గ్రామాలకు ఇది మెయిన్ రోడ్ కావడంతో వాహనదారులు, ప్రజలు రాకపోకలకు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. సంబంధిత అధికారులు చొరవ తీసుకొని మరమ్మతులు లేదా మొరం రోడ్డు పనులు చేపట్టాలని ప్రజలు కోరుతున్నారు.

— M.SHIVA KUMAR

ఆదిలాబాద్: ఫలితాలు ఓపెన్ స్కూల్ విడుదల



ఓపెన్ స్కూల్ ఆధ్వర్యంలో నిర్వహించిన పదో తరగతి, ఇంటర్మీడియట్ పబ్లిక్ పరీక్షల ఫలితాలు విడుదలయ్యాయి. అక్టోబర్ 11 నుంచి 17 వరకు నిర్వహించిన ఈ పరీక్షల ఫలితాలను వెబ్సైట్లో అందుబాటులో ఉంచినట్లు DEO మాధవి తెలిపారు. రీ-కౌంటింగ్, రీ-వెరిఫికేషన్కు దరఖాస్తు చేసుకోవచ్చు. రీ-కౌంటింగ్కు పదో తరగతి ఒక్కో పేపర్కు రూ.350, ఇంటర్మీడియట్ ఒక్కో పేపర్కు రూ.400 ఉంటుందని తెలిపారు.

— M.SHIVA KUMAR

సిరికొండ మండల కేంద్రంలో ఘనంగా ఇందిరా గాంధీ వేడుకలు



సిరికొండ మండల అధ్యక్షులు కంచం లక్ష్మన్ ఆధ్వర్యంలో మండల కేంద్రంలో

జయంతి వేడుకలు సిరికొండ మండల అధ్యక్షులురు. ఈ సందర్భంగా ఆమె చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళ ఆర్పించారు.

ఈ కంచం లక్ష్మన్ సిరికొండ సర్పంచ్ బొడ్డు దుకు ప్రిర్సన్ ఎండీ రంజాన్, రామారావు, రషీద్, సత్యనారాయణ, అజగర్, మిల్లేష్, రాజు, గ్రామస్థులు పాల్లోన్నారు.

ప్రధాని ఇందిరా గాంధీ జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు.

ఈ కార్యక్రమంలో డీసీసీ కార్యదర్శి షేక్ ఇమామ్ మైనారిటీ చైర్మన్ ఎండీ రంజాన్, కస్బె రామారావు, రషీద్, సత్యనారాయణ, అజగర్, మల్లేష్, రాజు, గ్రామస్తులు పాల్గొన్నారు.

— M.SHIVA KUMAR

సిరికొండ: ఫారం పాండ్ ద్వారా రైతులకు, పశువులకు వరం



సిరికొండ మండలం లక్ష్మీపూర్ గ్రామంలో ఉపాధి హామీ కూలీలు ఫారం పాండ్ చేసుకున్నారు. ఎల్ నినో ప్రభావం వల్ల వాగులలో వంకలలో నీరు లేకపోవడంతో ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. ఫారం పాండ్ సమీపంలోని చుట్టుపక్కల ఉన్న పంట పొలాల వ్యవసాయ రైతులు తమ పశువులకు నీరు లేకపోవడంతో ఫారం పాండ్ లో పుష్కలంగా నీరు ఉండడంతో వ్యవసాయ పనులు ముగించిన తర్వాత తమ పశువులకు నీరు తాపేందుకు మంచి ఉపయోగపడుతుందని రైతులు పేర్కొన్నారు

— M.SHIVA KUMAR

కృష్ణా జిల్లా కంకిపాడు మండలం మంతెన గ్రామపంచాయతీ టిడిపి బలపరిచిన సర్పంచ్ అభ్యర్థిగా పటాకుల సుభాషిని గారు నామినేషన్ దాఖలు



కృష్ణాజిల్లా కంకిపాడు మండలం మంతెన గ్రామపంచాయతీ సర్పంచ్ పదవికి టిడిపి అభ్యర్థిగా పటాకుల సుభాషిని గారు నామినేషన్ దాఖలు చేశారు. మంతెన గ్రామంలోని గంగానమ్మ ఆలయంలో పూజలు అనంతరం వార్డు నెంబర్లతో కలిసి పటాకుల సుభాషిని గారు భారీగా ర్యాలీగా పంచాయతీ కార్యాలయానికి చేరుకుని పత్రాలు సమర్పించారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ తిరువీధుల జీవన్ బాబు మరియు తెలుగుదేశం నాయకులు కార్యకర్తలు వేలాదిగా పాల్గొన్నారు.

— Gudivada Sukumar

గూడెం మండలంలో ఐదు పంచాయతీలకు కూటమి అభ్యర్థుల ప్రకటన అభ్యర్థుల విజయానికి సమష్టిగా పనిచేయాలి.. జనసేన మండల అధ్యక్షుడు కొయ్యం బాలరాజు పిలుపు



గూడెం మండలంలోని ఐదు గ్రామపంచాయతీలకు కూటమి బలపరిచిన సర్పంచ్ అభ్యర్థుల జాబితాను జనసేన పార్టీ మండల అధ్యక్షుడు కొయ్యం బాలరాజు ప్రకటించారు. సంకడా నుంచి ఉల్లం ఈశ్వరరావు, రింతాడ నుంచి కొయ్యం ఇమ్మానుయేల్ సిద్దు, వంచుల నుంచి పాంగి శ్రీను, సీలేరు నుంచి వంతల దీనమణి, జర్రెల నుంచి కొంతులంగి సంధ్య పోటీ చేయనున్నట్లు వెల్లడించారు.ఈ సందర్భంగా కూటమి నాయకులు, కార్యకర్తలు సమన్వయంతో పనిచేస్తూ అభ్యర్థుల విజయానికి కృషి చేయాలని బాలరాజు పిలుపునిచ్చారు. ఐకమత్యంతో ఎన్నికల ప్రచారంలో పాల్గొని అభ్యర్థులకు మద్దతుగా నిలవాలని కోరారు.

— Reporter Lammasingi Raju

అభ్యర్థుల ఖరారు.. ఎన్నికల బరిలో కూటమి బలపరిచిన నేతలు అభ్యర్థుల జాబితా ప్రకటించిన మండల అధ్యక్షుడు పొత్తురు కొండలరావు.. విజయమే లక్ష్యంగా శ్రేణులకు పిలుపు



గూడెంకొత్తవీధి మండలంలో పంచాయతీ ఎన్నికల వేడి ఊపందుకుంటోంది. గ్రామాల్లో రాజకీయ సమీకరణాలు వేగంగా మారుతున్న నేపథ్యంలో 15 పంచాయతీలకు కూటమి బలపరిచిన టీడీపీ సర్పంచ్ అభ్యర్థుల పేర్లను మండల పార్టీ అధ్యక్షుడు పొత్తురు కొండలరావు అధికారికంగా వెల్లడించారు.పంచాయతీల వారీగా అభ్యర్థుల వివరాలు ప్రకటించారు. వంచుల నుంచి ముర్ల భూపతి, మొండిగెడ్డ నుంచి మచ్చల మత్స్య లింగమూర్తి, జర్రెల నుంచి బంగారు శిరీష, రింతడ నుంచి వాడేలా పాండురాజు, దేవరపల్లి నుంచి గడుతురి సాయికుమారి, పెదవలస నుంచి కంకిపాటి నారాయణమ్మ, లక్కవారపుపేట నుంచి గబులంగి రమణకుమారి, జీకే వీధి నుంచి కంకిపాటి నారాయణమ్మ, ఏ. దరకొండ నుంచి గుంట ఆనందరావు, గాలికొండ నుంచి కొర్ర నాగమ్మ, గుమ్మిరెవుల నుంచి మూర్ల నారాయణరావు, దారకొండ నుంచి శెట్టి సత్యవతి, దుప్పులవాడ నుంచి తిరుపతి మన్నదరావు, దమనపల్లి నుంచి కూడ పద్మ, సంకడ నుంచి దేసగిరి గోవిందరావు ఎన్నికల బరిలో నిలవనున్నట్లు తెలిపారు.

మండలంలోని అన్ని పంచాయతీల్లో కూటమి అభ్యర్థుల గెలుపే లక్ష్యంగా పార్టీ నాయకులు, కార్యకర్తలు క్షేత్రస్థాయిలో సమన్వయంతో పనిచేయాలని కొండలరావు సూచించారు. అభ్యర్థులకు పూర్తి సహకారం అందిస్తూ విజయానికి ప్రతి ఒక్కరూ కృషి చేయాలని పిలుపునిచ్చారు.

— Reporter Lammasingi Raju

మహబూబాబాద్ జిల్లా పెద్దవంగర మండలం లో కడుపునొప్పి భరించలేక వృద్ధుడి ఆత్మహత్య...



మహబూబాబాద్ జిల్లా పెద్దవంగర మండలం, నవంబర్ 18: NEED 24NEWS

భరించలేక ఓ వృద్ధుడు ఆత్మహత్యకు పాల్పడ్డ ఘటన పెద్దవంగర మండలంలో చోటుచేసుకుంది. పోలీసుల వివరాల ప్రకారం.. పిచ్చి భోజ్య తండా (పడమటి తండా) గ్రామానికి చెందిన భూక్యా బాలు (75) గత ఐదేళ్లుగా తీవ్రమైన కడుపునొప్పితో బాధపడుతున్నాడు. పలుమార్లు ఆస్పత్రుల్లో చికిత్స పొందినప్పటికీ నొప్పి తగ్గకపోవడంతో తీవ్ర మనస్తాపానికి గురయ్యేవాడని కుటుంబ సభ్యులు తెలిపారు. మంగళవారం ఉదయం సుమారు 10 గంటల సమయంలో కడుపునొప్పితో బాధపడు తున్న తండ్రికి కుమారుడు భూక్యా రవి మందులు ఇచ్చి, భార్య రంగమ్మతో కలిసి పొలం పనులకు వెళ్లాడు. సాయంత్రం 6 గంటల సమయంలో ఇంటికి తిరిగి వచ్చేసరికి బాలు కనిపించలేదు. దీంతో కుటుంబ సభ్యులు ఇంటి పరిసరాల్లో వెతకగా.. ఇంటి వెనుక ఉన్న పెద్ద తంగేడు చెట్టుకు రుమాలుతో ఉరివేసుకుని మృతిచెందిన స్థితిలో కనిపించాడు. తీవ్రమైన కడుపునొప్పితో బాధపడుతూ జీవితంపై విరక్తి చెంది తన తండ్రి ఆత్మహత్యకు పాల్పడ్డాడని కుమారుడు రవి పోలీసులకు ఫిర్యాదు చేశాడు. తన తండ్రి మృతిపై ఎలాంటి అనుమానం లేదని ఫిర్యాదులో పేర్కొన్నాడు. ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు పెద్దవంగర ఎస్సై ప్రమోద్ కుమార్ తెలిపారు..

— Bommeraboina Hareesh, Warangal

LOCAL

తణుకు మండలంలో సర్పంచ్ పదవికి ఒకే నామినేషన్, మిగతా గ్రామపంచాయతీల్లో ఖాళీ



తణుకు మండలంలో సర్పంచ్ పదవికి తొలిరోజు బుధవారం నాడు ముద్దాపురం గ్రామం నుండి మాత్రమే ఒక నామినేషన్ దాఖలైంది.

మిగతా తొమ్మిది గ్రామపంచాయతీలలో ఎవరూ సర్పంచ్ పదవికి నామినేషన్ నమోదు చేయలేదు. దువ్వ, కొమరవరం, కోనాల, మహాలక్ష్మి చెరువు, మండపాక, తేతలి, వేల్పూరు, ఎర్రాయిచెరువు గ్రామపంచాయతీలలో ఖాళీగా ఉన్న పరిస్థితి ఎన్నికల అధికారులకు ఆందోళన కలిగించింది.

తదుపరి ఎన్నికల ప్రక్రియలో ఈ ఖాళీలను పూరించేందుకు స్థానిక అధికారులు చర్యలు తీసుకోవాల్సి ఉంది.

— Mantha Bhanuprakash

బోడపాటి వీర్రాజు మండపాక సర్పంచి అభ్యర్థిగా, వైసీపీ నామినేషన్ దాఖలు



మండపాక సర్పంచి బరిలో బోడపాటి వీర్రాజు గారు తణుకు మండలంలోని మేజర్ గ్రామ పంచాయతీ సర్పంచి అభ్యర్థిగా నిలబడ్డారు. ఆయన గురువారం వైసీపీ నామినేషన్ దాఖలు చేసి, అధికారికంగా ఎన్నికల పోటీకి ప్రవేశించారు.

గత 11 సంవత్సరాలు వైసీపీ మండల అధ్యక్షుడిగా సేవలందించిన బోడపాటి వీర్రాజు, స్థానిక స్థాయిలో రాజకీయ అనుభవాన్ని పంచాయతీ స్థాయికి తీసుకెళ్లే ప్రయత్నంలో ఉన్నారు. ఆయన అనుభవం, సేవా చరిత్ర గ్రామస్థుల మధ్య ఆసక్తి పెంచాయి.

మండపాక పంచాయతీ ఎన్నికలలో ఇతర అభ్యర్థుల గురించి ఇంకా స్పష్టత లేకపోయినా, బోడపాటి వీర్రాజు అభ్యర్థిత్వం గ్రామంలో రాజకీయ చర్చలను ఉత్సాహంగా మార్చింది. ఎన్నికల ఫలితాలు, మండల అభివృద్ధి దిశను నిర్ణయించనున్న కీలక అంశంగా పరిగణించబడుతున్నాయి.

స్థానిక ప్రజలు, అభ్యర్థుల పనితీరు, అభివృద్ధి వాగ్దానాలు, గత సేవలపై దృష్టి పెట్టి, ఎన్నికల రోజుకు సిద్ధమవుతున్నారు.

— Mantha Bhanuprakash

కృషి.. ఎమ్మెల్యే విశ్వేశ్వర రాజుతో జీకే వీధి నాయకుల భేటీ దామనపల్లి పంచాయతీ నేతలతో రాజకీయ అంశాలపై చర్చ



జీకే వీధి మండలంలో వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీని మరింత బలోపేతం చేయడమే లక్ష్యంగా స్థానిక నాయకులు కార్యాచరణకు సిద్ధమవుతున్నారు. ఈ క్రమంలో జీకే వీధి మండల పార్టీ ప్రధాన కార్యదర్శి వంతల చంటి బాబు ఆధ్వర్యంలో దామనపల్లి పంచాయతీకి చెందిన వైసీపీ నాయకులు బుధవారం పాడేరులో ఎమ్మెల్యే, జిల్లా వైసీపీ అధ్యక్షుడు మత్స్యరాస విశ్వేశ్వర రాజును మర్యాదపూర్వకంగా కలిశారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యేకు శుభాకాంక్షలు తెలిపిన నాయకులు పంచాయతీ పరిధిలోని సమస్యలు, ప్రజల అవసరాలు, పార్టీ సంస్థాగత బలోపేతం తదితర అంశాలను ఆయన దృష్టికి తీసుకెళ్లారు. గ్రామస్థాయిలో పార్టీ కార్యకలాపాలను విస్తృతం చేయడంతో పాటు ప్రజలతో నిరంతరం మమేకమై పనిచేయడంపై చర్చించారు.ఈ భేటీలో దామనపల్లి పంచాయతీ వైసీపీ ప్రధాన కార్యదర్శి తగ్గి ఈశ్వరరావు, కార్యదర్శి సాగిన వీరన్న పడాల్, కొర్రా గోవిందరావు, వంతల రాజ్‌కుమార్‌తో పాటు క్రిస్టియన్ విభాగం ప్రతినిధులు, పాస్టర్లు పాంగి సుబ్బారావు, కొర్రా విక్టర్ బాబు, గెమ్మెల మోహన్ రావు, కొర్ర ఈశ్వర్, చెదల చిట్టిబాబు, మర్రి అప్పారావు, సాగిన జోగిపడాల్, సీందేరి రాజు, మర్రి రవి, జాన్, ప్రసాద్, చిన్నబ్బాయి, చంటి, మహేష్, రాంబాబు తదితరులు పాల్గొన్నారు.

— Reporter Lammasingi Raju

మహబూబాబాద్ జిల్లా పెద్దవంగర మండలం . -అర్హులైన ప్రతి ఒక్కరూ ఈ పథకాన్ని సద్వినియోగం చేసుకోవాలి -తహసీల్దార్ బలభద్ర వినోద్ కుమార్



మహబూబాబాద్ జిల్లా పెద్దవంగర మండలం .

-అర్హులైన ప్రతి ఒక్కరూ పథకాన్ని సద్వినియోగం చేసుకోవాలి

-తహసీల్దార్ బలభద్ర వినోద్ కుమార్

మండలం: నవంబర్ 18:

తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా అమలు చేయనున్న ఇందిరమ్మ కుటుంబ జీవిత బీమా పథకాన్ని మండలంలోని అర్హులైన ప్రతి ఒక్కరూ సద్వినియోగం చేసుకోవాలని పెద్దవంగర మండల తహసీల్దార్ బలభద్ర వినోద్ కుమార్ కోరారు. ప్రతి కుటుంబానికి ఆర్థిక భద్రత, భరోసా కల్పించాలనే లక్ష్యంతో తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఈ పథకాన్ని ప్రవేశపెడుతోందని తెలిపారు. ఈ పథకాన్ని గురువారం రాష్ట్ర ముఖ్యమంత్రి ఏ. రేవంత్ రెడ్డి చేతుల మీదుగా రాష్ట్రవ్యాప్తంగా ప్రారంభించనున్నట్లు వెల్లడించారు. నవంబర్ 20 నుంచి డిసెంబర్ 19 వరకు మండలంలోని ప్రతి గ్రామపంచాయతీలో అర్హుల నుంచి ఆన్లైన్ ద్వారా దరఖాస్తులు స్వీకరించనున్నట్లు పేర్కొన్నారు. 18 నుంచి 59 సంవత్సరాల వయస్సు కలిగిన వారు ఈ పథకానికి అర్హులని, రేషన్ కార్డు ఉన్నవారితోపాటు రేషన్ కార్డు లేని వారు కూడా ప్రభుత్వం నిర్దేశించిన అర్హత నిబంధనల మేరకు దరఖాస్తు చేసుకోవచ్చని వివరించారు.ప్రభుత్వం కల్పిస్తున్న ఈ అవకాశాన్ని మండల ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని, అర్హులైన ప్రతి ఒక్కరూ నిర్దేశించిన గడువులోగా దరఖాస్తు చేసుకోవాలని తహసీల్దార్ బలభద్ర వినోద్ కుమార్ విజ్ఞప్తి చేశారు..

— Bommeraboina Hareesh, Warangal

POLITICS

నామినేషన్ కార్యక్రమాన్ని జయప్రదం చేయవలసిందిగా కోరిన మంతెన గ్రామపంచాయతీ టిడిపి సర్పంచ్ అభ్యర్థి పట్టాకుల సుభాషిని గారు



కృష్ణాజిల్లా కంకిపాడు మండలం మంతెన గ్రామపంచాయతీ టిడిపి సర్పంచ్ అభ్యర్థి పటాకుల సుభాషిణి గారు ఈరోజు సాయంకాలం తన నివాసంలో పత్రికా సమావేశం నిర్వహించారు. రేపు అనగ 19వ తారీఖున ఉదయం 9 గంటలకు తన నివాసం నుండి మంతెన గ్రామపంచాయతీ కార్యాలయము వరకు ర్యాలీగా బయలుదేరుతున్నామని తెలియజేశారు.తనతోపాటు వార్డు సభ్యులతో కలిసి నామినేషన్ దాఖలు చేస్తున్నట్టు పత్రికా ముఖముగా తెలియజేశారు. ఈ కార్యక్రమానికి పార్టీ నాయకులు కార్యకర్తలు అభిమానులు శ్రేయోభిలాషులు వేలాదిగా తరలివచ్చి నామినేషన్ కార్యక్రమాన్ని జయప్రదం చేయవలసిందిగా పటాకుల సుభాషిని గారు కోరారు.

లైబ్రరీ వారం వేడుకల భాగంగా డ్రాయింగ్ పోటీ నిర్వహించబడింది



భూపాల్పల్లి: జయశంకర్ భూపాల్పల్లి జిల్లాలోని జిల్లా కేంద్ర గ్రంథాలయంలో 59వ జాతీయ గ్రంథాలయ వారం వేడుకల ఐదవ రోజున డ్రాయింగ్ పోటీ నిర్వహించబడింది.

మునిసిపల్ కమిషనర్ కె. ఉదయ కుమార్ ప్రధాన అతిథిగా ఈ పోటీ ప్రారంభించారు.

ఈ సందర్భంలో మాట్లాడుతూ, శ్రీ ఉదయ కుమార్ గ్రంథాలయాలను జ్ఞాన నిల్వలుగా వర్ణించి, నియమితంగా గ్రంథాలయాలు సందర్శించే అలవాటును పెంపొందించుకోవాల్సిన అవసరాన్ని ించారు. గ్రంథాలయాలతో తన అనుబంధాన్ని గుర్తుచేసుకుని, విద్యార్థులను చదవడాన్ని రోజువారీ అలవాటుగా చేసుకోవాలని ప్రోత్సహించారు. పాల్గొనేవారిని అభినందించి, వారాంతపు వేడుకల భాగంగా నిర్వహించబడుతున్న వివిధ పోటీలలో విద్యార్థులు పాల్గొని, ఈ కార్యక్రమాన్ని విజయవంతంగా చేయాలని కోరారు.

జిల్లా గ్రంథాలయ సంస్థ కార్యదర్శి డి. రాజేంద్ర ప్రసాద్, అలాగే గ్రంథాలయ సిబ్బంది కమిషనర్‌ను ఈ సందర్భంలో శుభాకాంక్షలు తెలిపారు.

లైబ్రేరియన్ శారద, సిబ్బంది రాకేష్, మంజులా, అలాగే అనేక పాఠకులు, విద్యార్థులు కార్యక్రమంలో పాల్గొన్నారు.

— Burra Kirankumara